LVPEI
So that all may see
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

# అనుభవం...

జూన్ 2016

## స్వతంత్రంగా తిరిగి నడక



ఒడిషా బెర్హాంపూర్లో ఎల్విపిఇఐ అర్జున్ వనే ఐ సెంటర్‌కి 68 ఏళ్ల సరస్వతి తనకు 10 సంవత్సరాలనుంచి చూపు మందగిస్తున్నదనే సమస్యతో వచ్చింది. ఆమెకు మధుమేహం మరియు అధిక రక్తపోటు ఉన్నాయి. పరీక్ష చేసిన తరువాత ఆమెకు ఓడీ థీసిస్ ఒల్బి మరియు ఓఎస్ ప్రైమరీ ఓపెన్ ఆంగిల్ గ్లకోమా ఉన్నాయని నిర్ధారించబడినది. నిజానికి ఆమెకు ఒక కన్నే ఉన్నది. స్వతంత్రంగా నడవలేకపోయేది కూడా. తనకన్నా 7 సంవత్సరాలు పెద్దవాడైన, ఆరోగ్య సమస్యలున్న తన భర్తపై ఆధారపడేది.

డా అపర్ణా రావు చూపు పునరుద్ధరించడానికి శుక్లం మరియు గ్లకోమా శస్త్రచికిత్సలను సూచించారు. ఆ ప్రకారంగా, ఏప్రెల్ 6వ తేదీన సరస్వతికి ఐఒఎల్ ఇంప్లాంటేషన్‌తో ఎస్ఐసిఎస్ మరియు ట్రాబెక్యులెక్టోమీ శస్త్రచికిత్సలు చేసారు. శస్త్రచికిత్స జరిగిన వారం రోజులలో తనంతట తాను నడవగలగడం, కొద్ది శ్రమతో చదవగలగడం ఆమెను ఎంతో ఆనందపరిచింది. ఆమె, ఆమె కుటుంబసభ్యులు డా అపర్ణా రావుకి మరియు సంస్థ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సంస్థ భవిష్యత్తులో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నారు.

## కలహందిలో దృష్టి వ్యాప్తి



స్కూలులో బోర్డు చదవలేకపోతున్నాననే సమస్యతో ఒడిషాలోని కలహందికి చెందిన ఏడేళ్ళ జగన్నాథ్ దుర్గా ఎల్విపిఇఐ భుబనేశ్వర్‌కు ఏప్రెల్ 6వ తేదీన వచ్చాడు. పరీక్ష చేసిన తరువాత ఆ బాబు రెండు కళ్ళలో పురోగమిస్తున్న శుక్లాలున్నాయని గుర్తించి డా వివేక్ వార్కాడ్ శస్త్రచికిత్సను సూచించారు. శస్త్రచికిత్స తరువాత రెండు కళ్ళల్లో బాబు చూపు మెరుగుపడటంతో తల్లితండ్రులు ఎంతో సంతోషించారు. జగన్నాథ్ తల్లి బుయిా నాయక్ కలహంది జిల్లాలో ఆశా కార్యకర్త. తన గ్రామంలో పిల్లలందరికి ప్రతి 2–3 నెలలకొకసారి పరీక్ష చేసి, కంటి సమస్యలున్న పిల్లలను ఎల్విపిఇఐకు పంపాలని ఆమె ఉద్దేశిస్తున్నారు. కలహందిలో నివారించగల అంధత్వాన్ని రూపుమాపాలనే సంస్థ దృష్టిని ప్రచారం చేస్తానని ఆమె వాగ్దానం చేస్తున్నారు.

ఒక రోజు పసికందుగా ఉన్నప్పుడు మా పాపకు పుట్టుకతోనే 'బైలేటరల్ కాంజినీటల్ గ్లకోమా' ఉన్నదని దుబాయ్‌లో డాక్టర్లు మాకు చెప్పారు. రోజురోజుకూ కంటిలో ఒత్తిడి పెరగడంవలన శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం ఉన్నదని కార్నియా మార్పిడిని సూచించారు. మా పరిశోధన తరువాత మా పాప చికిత్సకు ఎల్విపిఇఐ ఉత్తమమైనదని గుర్తించాము.

మరుసటిరోజే హైదరాబాదుకు బయలుదేరి వచ్చి శామ్‌గారిని కలిశాము. ఆయన మాకు అన్ని విధాలుగా సహాయం చేసారు. మాకు డా అనిల్ కుమార్ మండల్ మరియు డా మురళీధర్ రామప్పలను పరిచయం చేసారు. సమగ్రంగా పరీక్ష చేసిన తరువాత మా పాపకు గ్లకోమా లేదు కానీ 'కార్నియల్ ఒపాసిటీ' (మసక కళ్ళు) ఉన్నదని, దానికి పాప ఎడమ కంటిలో కార్నియా మార్పిడి అవసరమని తెలియజేసారు.

మాకు బాగా గుర్తు డా మురళీధర్ మాటలు "మేము ఎక్కువ ఆశ చూపించి తక్కువ చేసేకన్నా, తక్కువగా చెప్పి ఎక్కువ చెయ్యడానికి ఇష్టపడతాము." ఆ మాటలు మా పాప సరైనవారి చేతులలో ఉన్నదని మాకు ధైర్యాన్ని ఇచ్చింది. ఈ రోజు, శస్త్రచికిత్స జరిగిన మూడు నెలల తరువాత చూపు తిరిగి వచ్చిందని, మరింత మెరుగుగా స్పందిస్తున్నదని చెప్పడానికి మేము గర్విస్తున్నాము. ఎల్విపిఇఐ వృత్తినిబద్ధతను మేము హర్షిస్తున్నాము. కంటి సమస్యలన్నింటికీ ఈ సంస్థను సిఫార్సు చేస్తున్నాము.

**శ్రీమతి & శ్రీ ఖిజర్ బుఖారి**
**దుబాయ్**